


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 27, అక్టోబర్ 2024 8 పేజీలు



## పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నాం

**జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్**

- పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- వారందరిని స్మరించుకోవడం మనందరి బాధ్యత
- ఎస్పీ రోహిత్ రాజు
- సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచనల మేరకు శనివారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భం ఏదైనా సరే నిత్యం ప్రజలకు సేవలందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడేది పోలీస్ శాఖ అని అన్నారు.

2వ పేజీలో...



## ఆర్జేసి విజయ పరంపరను కొనసాగించండి

ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు:గుండాల కృష్ణ

ఘనంగా ఆర్జేసి డిగ్రీకళాశాల ఫ్రె షర్స్ డే వేడుకలు



ఖమ్మం, సూర్య బ్యూరో : ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యా వేత్త గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. కళాశాల డిగ్రీవిద్యార్థుల ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు శని వారం స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించిందని తెలిపారు.

2లో..



భూమి పూజలో పాల్గొన్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పి. శ్రీ సుధ

## మధిరలో నూతన కోర్టు భవనములకు భూమి పూజ

మధిర, సూర్య మేజర్ న్యూస్ : 24 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న రెండు కోర్టు భవనాలు, రూ. 39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రికార్డ్స్ భవన నిర్మాణ పనులకు శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, ఖమ్మం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి పి. శ్రీ సుధ, హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, కాజా శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి జి. రాజగోపాల్‌లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్ ను న్యాయమూర్తులు పరిశీలించారు.

4లో



## పట్టువదలని విక్రమార్కుడు... ఎమ్మెల్యే కూనంనేని

- కూనంనేని కృషితో కొత్తగూడెంకు "కుడ" ప్రభుత్వం జీవో జారీ
- కొత్తపుంతలు తొక్కనున్న కొత్తగూడెం నియోజకవర్గం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం నియోజకవర్గానికి వామపక్ష పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే గెలిస్తే ఏం చేస్తాడనీ.. హేళనగా మాట్లాడిన వారికి ఎమ్మెల్యేగా కూనంనేని సాధించిన విజయమే వారి పాలిట చెంపపెట్టైంది. సింగరేణి పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలుమార్లు అందించిన వినతిపత్రాలకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కొత్తగూడెంకు కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి (కుడ) ఏర్పాటు కోసం 177 జీవోను జారీ చేసిందని ఎమ్మెల్యే కూనంనేని వివరించారు.

2లో

# వర్ధంతి సభను జయప్రదం చేయండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** పి డి యస్ యూ నిర్మాత చంద్రశేఖర్ ప్రసాద్, నీలం రామచంద్రయ్యల వర్ధంతి సభను నవంబర్ 5న పి డి ఎస్ యు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందులో జరిగే సంస్మరణ సభకు విద్యార్థులు తరలిరావాలని పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ పిలుపునిచ్చారు. పిడిఎస్యు గుండాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1970 కాలంలో భారతదేశంలో నిరుద్యోగం ఆకలి, దారిద్ర్యం పేదలను వెంటాడుతున్న క్రమంలో బడిలో చెప్పని చదువులను బతకుల్లో తెరచి చూసి భవితవ్యపు స్వర్గసీమను త్యాగాలతో నిర్మిస్తామనే సంకల్పంతో గుప్పెడు మంది విద్యార్థులు యూనివర్సిటీ నుండి బయలుదేరి విప్లవ చైతన్యంతో విద్యార్థులు ముందుకు వచ్చారన్నారు. జార్జి రెడ్డి ని మతోన్మాద శక్తులు దాడి చేసి చంపివేసిన తర్వాత జార్జి ఆశయాన్ని భుజానికి ఎత్తుకొని బిగిపిడికిలి జెండాను మోసిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను ఆనాటి ఇందిరా రాజ్యం 1975 నవంబర్ 5వ తేదీన ఇల్లెందు చీకటి గండ్లలో కాల్చి చంపారని ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల కాలంలో పిడిఎస్యు విద్యార్థి హక్కుల కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమాజ స్థాపన లక్ష్యంతో శాస్త్రీయ విద్యా సాధించేందుకు పోరాడుతూనే ఉందని తెలిపారు. ర్యాగింగ్, గుండాయిజం, అత్యాచారాలకు వ్యతిరేకంగా, అధిక ధరలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ బూర్జువా చదువులలో మానవీయ విలువలు కొరవడుతున్నాయని అందుకే శాస్త్రీయ విద్యా విధానం అవసరమని పిడిఎస్యు గొంతెత్తి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల పిడిఎస్యు నాయకులు జస్వంత్, ప్రశాంత్, శ్రీనివాస్, ప్రకాష్, మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నాం



మొదటి పేజీ తరువాయి

దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ ఉగ్రవాదుల నుండి విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. వారి త్యాగాలు చిరస్మరణీయమని, ఎల్లప్పుడూ వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదన్నారు. దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు. విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని సుమారుగా 13 కిలోమీటర్లు సైకిల్ తొక్కి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ర్యాలీ లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి మొదలయ్యి, ముర్రేడు వాగు బ్రిడ్జి, గణేష్ టెంపుల్, సూపర్ బజార్, బస్టాండ్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామవరం మీదుగా రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, ఓఎస్డి సాయిమనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, 3టౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి, ఆర్ఐలు రవి, సుధాకర్, కృష్ణారావు ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్జేసి విజయ పరంపరను కొనసాగించండి









మొదటి పేజీ తరువాయి

తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులుగా, బ్యాంకర్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలలో, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.దీనిలో భాగంగా పలువిభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జ్ ఆంజనేయులు,ఎస్.బి. ఐ.టి. కలాశాల అకడమిక్ డైరెక్టర్ ఏ .వి.వి.శివప్రసాద్, అధ్యాపకులు సునంద తదితరులు పాల్గొన్నారు...

## పట్టువదలని విక్రమార్కుడు.. ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి

ఏజెన్సీ ప్రాంతాలతో కప్పబడి ఉండి కొత్తగూడెం, పాల్వంచ జంట నగరాలుగా పేరుగాంచిన ప్రాంతాల అభివృద్ధితో పాటు సుజాతనగర్ మండలం కూడా అభివృద్ధి పథంలో నడిచేందుకు నిధులు పెద్దమొత్తంలో సమకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జెఎన్టియులాగా కెఎస్ఎం కళాశాలను అటానామస్ యూనివర్సిటీగా ఏర్పాటు చేయాలని 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధితో పాటు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు కొన్ని కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తాను శక్తివంచన లేకుండా పనిచేస్తున్నానన్నారు. కొత్తగూడెంకు తలమాణికంగా ఉన్న టూరీజం హెూటల్ అభివృద్ధి, 1000 ఎకరాల్లో జూపార్క్ ఏర్పాటు, రామవరం పరిసర ప్రాంతాల్లో విమానాశ్రయం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు కోట్లాది రూపాయాలు వెచ్చించి ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌రోడ్డు రూ.1 కోటి వెచ్చించామన్నారు. దీంతో పాటు కొత్తగూడెం సమగ్రాభివృద్ధికి మరికొన్ని సాధించాల్సి ఉందని పట్టుపట్టి త్వరలో సాధికోస్తానని అందుకు ప్రజానీకం సంపూర్ణ సహకారంర అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వానాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, పూర్ణచందర్‌రావు, కంచర్ల జమలయ్య, ఎ.సాయిబాబా, భూక్యా శ్రీనివాస్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, యూసూఫ్, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి, కోటం రాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# టీ 30 క్రికెట్ లిగ్ విజేతలకు బహుమతి ప్రధానం



ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందినచిన ప్రముఖులు



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి టీ 30 ఛాంపియన్స్ క్రికెట్ లీగ్ మ్యాచ్ లో విజేతలకు, మిగతా టీం ప్లేయర్స్ కి శనివారం బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచినటువంటి ఎద్యుకేషనల్ డిపార్ట్మెంట్ వారికి మున్సిపల్ కమిషనర్ .శేషాంజన్ , ప్రముఖ ఈ ఎన్ టీ సర్జన్ . బి ఎస్. రావు , కొతగూడెం ట్రాఫిక్ ఎస్ ఐ. నరేష్ , తెలంగాణా విద్యుత్ శాఖ ఏ డి ఇ బాబు నాయక్ ,ఎస్ ఎస్ ఫైనాన్స్ అండ్ ఎక్టౌంట్స్ అధికారి . ఏం. శ్రీనివాసరావు, కౌన్సిలర్ వేముల ప్రసాద్ బహుమతులు అందజేశారు. అదేవిధంగా బి కేసీసీ లో శిక్షణ తీసుకుంటున్న జూనియర్ ప్లేయర్స్ నీ అభినందించడం జరిగింది. భవిష్యత్తులో అకాడమీలో నేర్చుకుంటున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ మ్యాచ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సురేష్ , బెస్ట్ బౌలర్ బి.శంకర్ , బెస్ట్ బ్యాట్స్మెన్ లోకేష్, బెస్ట్ కీపర్ కృష్ణారావు లను ముఖ్య అతిథులు అభినందించారు.

# వైభవంగా బాలాజీ కల్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాతసేవ, పుష్పర్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## మంత్రి పొంగులేటి జన్మదిన సందర్భంగా కబాడీ పోటీలు

అధికారులకు ఆహ్వానాలు అందజేసిన కొత్వాల.



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** ఈనెల 28 తేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28, 29, 30 తేదీలలో యువతీ, యువకులకు కబడ్డీ పోటీలను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించడం జరుగుతుంది.దీనిలో భాగంగా పాల్వంచ మున్సిపల్ కమిషనర్, మండల రెవెన్యూ అధికారి ,మండల అభివృద్ధి అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్,ఫారెస్ట్ ఎఫ్డిఓ ఆఫీసర్, ఎక్సైజ్ సీఐ లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫైట్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చి హామీలను నెరవేర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రహదారులకు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామానుజరం పగిడేరు మధ్య రహదారిలో హై లెవెల్ బ్రిడ్జికి రూ 1 కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేసిఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడిన రోజు వర్షాకాలం వచ్చిందంటే వాగులు వంకలు పొంగి పొర్లి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న రోజులలో ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చూపించినట్లు తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేయించి మీ బాధలు తీరుస్తానని చెప్పిన ఎమ్మెల్యే పాయం కి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయా గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, మున్ముందు మరింత అభివృద్ధి చెందడానికి ఆయన కృషి చేయాలని ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , కాంగ్రెస్ పగిలేరు మాజీ సర్పంచ్ తాటి బిచ్చం ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పగిడేరు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాడీ లారీలకు బొగ్గు ఇచ్చి, ఉపాధి కల్పించండి –షేక్ యాకుబ్ షావలి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** రెండు సంవత్సరాలుగా ఇల్లెందులో బొగ్గు లేకపోవడం వలన కార్మికుల వలసలు పోతున్నారని బాడీ లారీలకు బొగ్గు ఇచ్చి ఉపాధి కల్పించాలని బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ లెవెలింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ యాకుబు షావలి కోరారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గుకు పుట్టినిల్లు ఇల్లందు అని ఈ బొగ్గు వలన పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పించిన సింగరేణిలో బొగ్గు లేక నేడు వెలవెలబోతున్నదన్నారు. డిబ్లాక్ వే్బ్రిడ్జివద్ద, బాడీ లారీలు, బంకర్లవద్ద లారీ లోడ్ అయ్యాక కాటా మీదకు వస్తే బొగ్గు ఎక్కువ తక్కువలు సరిచేసే, లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు, ఓనర్ లు డ్రైవర్లు, గుమస్తాలు, కార్మికులు కలిపి సుమారు 600 కుటుంబాలు బొగ్గు సరఫరా పై బ్రతుకుతున్నదని, ఇల్లందులో బొగ్గు లేకపోవడంవలన బొగ్గు లోడింగ్ బంద్ అయిందని, దీనితో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు కార్మికులు పడుతున్నారన్నారన్నారు. పాతిక 30 సంవత్సరాల నుండి ఈపనిమీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఇతర పనులు చేయాలన్న చేయలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మూడు షిఫ్టులలో పని చేసే బొగ్గు లోడింగ్, అన్లోడింగ్ కార్మికులు పనికోసం అడ్డాల మీదికి పోతున్నారని, ఆపని కూడా దొరకడం లేదన్నారు. కొంతమంది ఇంటి వద్దనే ఉండి ఆకలితో ఇంటిలో ఉన్న వస్తువులను అమ్ముకుంటున్నారని అన్నారు. ఇంకొంతమంది హైదరాబాద్ వెళ్లి అక్కడ ఇతర పనులు చేసు కొంటున్నారన్నారని తెలిపారు. పిల్లల చదువులకు ఫీజు కట్టలేక కుటుంబంలో రోజూ పూట కడవడమే కష్టంగా మారిందన్నారు.ఇల్లందులో బొగ్గు లేకపోవడం ఇంతకాలం పూసపల్లి ఓసికి పర్మిషన్ రాకపోవడం ఈ కార్మికుల కుటుంబాల పరిస్థితులు అగమ్య గోచ రంగా మారయన్నారు. ఈ నేపథ్యంలో ఇల్లందు సింగరేణి అధి కారుల కృషి వల్ల కొంత పాత ఓసీ లోనే బొగ్గు తీయడం ప్రారంభించారన్నారు. దీని ద్వారా సిఎస్పికి టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ అవుతుందని అన్నారు.షిఫ్ట్ కు ఒక ఐదు బాడీ లారీలకు బొగ్గు ఇచ్చి కార్మికుల కుటుంబాలు ఆకలి చావులు చావకుండా చూడాలని సింగరేణి అధికారులను ఆయన కోరారు.

# కొత్తగూడెంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలి

ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఈ నెల 28 వ తేదీ నుండి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేసేందుకు అందరు సహకరించాలని ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. దేశంలో సంప్రదాయ క్రీడల్లో కబడ్డీకి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి వారిలో కబడ్డీ క్రీడ నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన జట్లతో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పిఎస్ఆర్ ట్రస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతు అక్టోబర్ 28న ఓల్డ్ బస్ డిపో నుండి కళాకారులు, క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించి పోటీలు ప్రారంభిస్తామని, ప్రతి రోజు కబడ్డీ మ్యాచ్ లు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్లు వెలుగులో ప్రో కబడ్డీ పోటీల స్థాయిలో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలకు చెందిన 10 మెన్, 6 ఉమెన్ ఇన్విటేషన్ టీం లు పాల్గొంటాయని తెలిపారు. జాతీయ స్థాయిలో నైపుణ్యత కలిగినటువంటి రిఫరీలతో క్రీడలను నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రం కొత్తగూడెంలో కబడ్డీ ఫీవర్ మొదలైందని మీడియా మిత్రులు జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర పోటీలకు సంబంధించిన విషయాలను తమ ప్రచార మాధ్యమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా తెలియచేసి జిల్లా ఖ్యాతిని పెంచేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, నాయకులు పెదబాబు, జెవిఎస్ చౌదరి, కౌన్సిలర్లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, నాయకులు రాయల శాంతయ్య, మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్, అయూబ్ ఖాన్, జానీ భాయ్, మహిళా నాయకురాళ్లు హైమావతి, వాణిరెడ్డి, రమాదేవి, సుప్రియ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై రుగ్మతలపై అవగాహన



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతల పై అవగాహన వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ టేకులపల్లి లోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి శనివారం అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే, మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని, అయోడిన్ లోపం వల్ల ముఖ్యంగా స్త్రీలలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, గర్భవతుల్లో ,పాలిచ్చే తల్లులకు ఎక్కువ అయోడిన్ అవసరం ఉంటుందన్నారు. అయోడిన్ లోపం వల్ల అధిక బరువు గర్భధారణ లో లోపాలు, గర్భస్రావం నిర్జీవ జననం పుట్టిన శిశువుకి మెదడు అభివృద్ధిలో లోపాలు ,తద్వారా పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గడం ,చదువుల్లో ఆటల్లో ప్రతిభ చూపలేకపోవడం, పుట్టుకతో చెవుడు ,మూగతనం, మరుగుజ్జుతనం, కండరాలు బిగుసుకుపోవడం ,జుట్టు ఊడిపోవడం, కిడ్నీ సమస్యలు, కాలేయ సమస్యలు, గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని, అందుకని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు రొయ్యలు గుడ్లు, పాలు ,పాల పదార్థాలు అన్ని రకాల తాజా ఆకుకూరలు, కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతు , ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు, ఆరోగ్య సహాయకురాలు సులోచన ,చంద్రకళ ,స్టాఫ్ నర్స్ సీత ,ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని పట్టణంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతా





**ప్రతి వార్డులో 'పక్కా'గా రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తాం**

**నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదు**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**రూ.1.90కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**26వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్)-** అతిత్వరలోనే సమస్యలు లేని పట్టణంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 14, 28, 29, 26వార్డుల్లో రూ.1.90లక్షల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి డ్రైన్ల నిర్మాణాలకు శనివారం అయన శంకుస్థాపన చేశారు. 26వ వార్డు పరిధిలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేసుకున్న కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో పక్కా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పక్కాగా పూర్తి చేస్తామని, ఇప్పటికె చాలావార్డులో ఆంతర్గత రోడ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన రోడ్లు, బస్తి ప్రధాన రహదారులకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ములు ఏర్పాటుకు కృషి జరిగుతోందని తెలిపారు. తాజాగా కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను కలుపుతూ కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ 'కుడ' ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో జారీ అయిందని, 'కుడ'ఏర్పాటుతో ఈ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిస్కారానికి రూ.450కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కే సీతామహాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డి.ఈ రవి, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, ఏ.ఈ నవ్య జ్యోతి, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ చంద్రబాను ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందులో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం ఇల్లందు డిఎస్పి చంద్రబాను,ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. శనివారం స్థానిక ఐతా ఫంక్షన్ హాలులోనిర్వహించిన రక్తదాన శిబిరంలో భారీ ఎత్తున సబ్ డివిజన్ పోలీసులు, విలేకరులు, విద్యార్థులు తమ రక్తాన్ని తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం సుమారు 50 మంది తమ రక్తాన్ని దానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఇల్లందు డిఎస్పి చంద్రభాను ప్రారంభించారు.ఇల్లందు సబ్ డివిజన్లోని గుండాల, టేకులపల్లి, ఇల్లందు ఎస్సై సీఐ సిబ్బందితోపాటు, పాత్రికేయులు , విద్యార్థులు, యువకులు రక్తదానం చేశారు. రక్తాన్ని సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ సేకరించింది. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి మాట్లాడుతూ రక్తలేమితో ఇబ్బంది పడుతున్న పేషెంట్లకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఈ రక్తాన్ని అందించనున్నారని తెలిపారు. పట్టణంలోని యువకులంతా రక్తం దానం చేయవలసిందిగా ఆయన కోరారు. చెరువులలో ఏటీలలో, వాగులలో చెలిమిలు తీస్తే నీరు ఎలా ఊరుతుందో అదేవిధంగా బాధితుల కోసం రక్తాన్ని దానం చేస్తే వెంటనే రక్తం మళ్లీ రెట్టింపు స్థాయిలో వేగంగా వృద్ధి చెబుతుందన్నారు. కాళ్లు, చేతులు విరిగి రక్తస్రావం అవుతున్న బాధితులకు తమ రక్తాన్ని ఇస్తే కోలుకున్నాక బాధితులు తమను దేవుడు లాగా కొలుస్తారని అయన పేర్కొన్నారు. యువకులు మధ్య వయసు వారు తల సేమియా రోగులకు, ప్రమాద బాధితులకు రత్నం ఇచ్చేందుకు ముందుకు రావాలని సమాజ సేవలో ఇదొక భాగమని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ సిఐలు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ లో హెూంగార్డులు ,విద్యార్థులు, విలేకరులు పాల్గొని విశిష్ట సేవలను అందించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం**

**పాల్గొన్న డి.ఎస్.పి వంగారవీందర్**




**మణుగూరు సూర్యా మేజర్ న్యూస్)-** మణుగూరు పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో మణుగూరు పట్టణంలో పోలీసులు అమరవీరుల స్మరణ సభ సందర్భంగా పొల్యూషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రక్తదానం ప్రాణదానమని ఒకరు రక్తాన్ని దానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని, బ్లడ్ బ్యాంకుల ద్వారా, పలు స్వచ్ఛంద సంస్థలు, రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రత్యేకంగా రక్తాన్ని సేకరించి ప్రాణాయాపస్థితిలో ఉన్నటువంటి ఎంతోమంది ప్రాణాలను కాపాడటానికి వారు సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి మహత్తర కార్యక్రమానికి ముందుకు వచ్చిన యువకులకు, వారితోపాటు పోలీస్ శాఖ అధికారులు కూడా రక్తదానాన్ని చేయడానిఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను పళ్ళను, జ్యూస్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం,మణుగూరు, బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐలు,ఎస్సైలు,ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో నూతన కోర్టు భవనములకు భూమి పూజ

మొదటి పేజీ తరువాయి



పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని న్యాయమూర్తులు సూచించారు. అనంతరం స్థానిక రిక్రియేషన్ క్లబ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ కోర్ట్ ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర బార్ అసోసియేషన్ అధ్యక్ష,సభ్యులు, న్యాయమూర్తులు, ఆర్ అండ్ బి ఎస్ఇ, మునిసిపల్ కమీషనర్, తహసీల్దార్ పాల్గొన్నారు.




# కన్నుల పండుగగా సూర్య నేటి దినపత్రిక 18 వార్షికోత్సవ వేడుకలు



**ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** సూర్య నేటి దినపత్రిక 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను జిల్లా రైతు సమన్వయం సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో సూర్య 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, బీఎస్పీ, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని సూర్య దినపత్రికకు 18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తున్న ప్రింట్ మీడియా పత్రికల్లో సూర్య దినపత్రిక ముందుందన్నారు. నేటి కష్టకాలంలో ఆర్థిక భారం పెరుగుతున్నప్పటికీ నష్టాలు వాటిల్లుతున్నప్పటికీ పత్రికలు ప్రజల కోసం తన అక్షరంతో బడుగు, బలహీన వర్గాల కోసం, నిరుద్యోగుల కోసం, కార్మికులు, కర్షకుల కోసం, పనిచేస్తున్నాయన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో అధికారులను ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలవటంలో జర్నలిస్టులు చేసిన కృషి అమోఘం అన్నారు. జీతభత్యాలు లేకపోయినా నిరంతరం ప్రజల కోసమే తపిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా మంచి పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని. అలాగే వారికి ప్రభుత్వం ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ 5లక్షలు, జర్నలిస్ట్ కుటుంబాలకు హెల్త్ కార్డులు, జర్నలిస్ట్ అందరికీ రూ 10 లక్షల ప్రమాద బీమా, రైల్వే పాసులు, ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య బోధన, అందించి వారి సేవలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, గాదె శివప్రసాద్, దారం గోవిందరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, బొర్రా కేశవరావు, బోగి కృష్ణయ్య, వారాది సత్యనారాయణ, ఎస్కే ఉమర్, ఐలూరి రామిరెడ్డి, వరికూటి వెంకట్రావు, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్ రావు, గుగులోత్ బాబు, నల్లమోతు రమణ, కేశబోయిన నరసింహారావు, అంతటి రామకృష్ణ, గాదె లింగయ్య, గుగులోత్ రమేష్, కీలోత్ శ్రీనివాస్ నాయక్, బడుగు శంకర్, మహేష్, నున్న వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, వేముల కోటి, రాంపండు, బడుగు వెంకటేశ్వర్లు, చలపతిరావు, నరుకుళ్ళ వాసు, ఎస్కే నాగుల్ మీరా, బోగి సైదయ్య, చాపలమడుగు ప్రసాద్, కే శంకర్, వందనం, సూర్య రిపోర్టర్ ఎస్కే జాఫర్, టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ కృష్ణ ప్రసాద్, ప్రజావాణి రిపోర్టర్ కొదుమూరి సత్యనారాయణ, జనం న్యూస్ రిపోర్టర్ తేజవత్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన విజయవంతం చేయండి

## -బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నట్లు బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు శని వారం ఓ ప్రకటనలో గ్రామ ప్రజలకు వెల్లడించారు. మండలంలోని తూటికుంట్ల నుండి గోవిందా పురం ఎల్ వరకు బిటీ రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు ఆళ్ళపాడు నుండి నారాయణపురం వరకు గల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారన్నారు చిరున నోముల నుండి ఏపీలోని వత్సవాయి మండలంలోని దాబాకుపల్లి వరకు గల బీటీ రోడ్డుకు, బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి వరకు గల బీటీ రోడ్డుకు కూడా ఆయన శంకుస్థాపన చేయ నున్నట్లు పేర్కొన్నారు. కలకోట పెద్ద చెర ువులో ఉచితంగా చేప పిల్లలను వదలను న్నట్లు, అదేవిధంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్స్ పంపిణీ చేయనున్నా రన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు విజయవంతం చేయా లని ఆయన కోరారు.

# పండ్రేగుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**
విద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమాన్ని పండ్రేగుపల్లి గ్రామంలో రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరరావు ముదిగొండ ఏఈ ఎం శ్రీనివాస్ మరియు కృష్ణమూర్తి ఎల్ ఐ ఏఎల్ఎం జి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ రైతులు కెపాసిటర్లు తప్పనిసరిగా వాడాలని విద్యుత్తును పొదుపు చేయాలని సూచించారు,అలాగే రైతులు ఏమైనా సమస్యలు ఉన్నట్ల యితే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబినబోయిన అమరయ్య, బాలు, శంకర్, కాసిం బలంతు రాంబాబు బలంతు అర్లప్పా తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

## -ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దాం
## -ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్.నిరోషా



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఆరోగ్యవంతమైన సమాజం ను నిర్మిద్దామని ప్రభుత్వ వైద్యాధి. కారి డాక్టర్.నిరోషా సూచిం చారు.మండలం లోని చెరువు మాధారం ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం ప్రత్యేక వైద్య శిభిరం ను నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలనీ సూచించారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అన్నారు.ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. వసతి గృహంలో ఎలాంటి రుగ్మత ులు రాకుండా ప్రతీ విద్యార్థి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుం దని అన్నారు.ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే లక్ష్యంను చేరుకోగలరని అన్నారు. వివిధ రుగ్మతలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమాధికారి ఆర్.ఓదేలు.ఏఎన్యం శ్రీదేవి. ఆశా కార్యకర్త ప్రభావతి,వసతి గృహం సిబ్బంది రవి,భాస్కర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గూడెంలో వెలుగులు

## - సోలార్ లైట్లు పంప్ సెట్లు ఏర్పాటు
## - పరిశీలించిన కాంగ్రెస్ నేత మట్ట దయానంద్.





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
దశాబ్దాలుగా అంధకారంలో జీవిస్తున్న ఆదివాసీయులకు సత్తుపల్లి శాసనసభ్యులు రాగ మయి దయానంద్ వెలుగులు నింపారు. పెనుబల్లి మండలం కె. దబ్బ్యా చౌడవరం శివా రులో నివసిస్తున్న ఆదివాసీల కు ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రాగమయి ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ సోలా ర్ పద్ధతి ద్వారా నీటి వసతి, లైట్లను ఏర్పాటు చేశారు. రెండు దశాబ్దాలుగా చీకటిలో బతుకుతున్న ఆదివాసీలకు సోలార్ లైట్లు, నీటి పంపు సెట్లు అధికారులు అమర్చడంతో ఆదివాసీయుల జీవిత ల్లోకి వెలుగులు నింపారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ శనివారం ఆదివాసీల గూడెం లోని సోలార్ సిస్టం ని పరిశీలించారు. ఆదివాసీల సమస్యలను డాక్టర్ గా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు,బొర్రా కోటేశ్వరరావు, షేక్ కరిముల్లా, పాకలపాటి సతీష్, పోతురాజు కిషోర్, హనుమంతు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో కంఠమనేని ధర్మారావు మృతి

## - సప్తపది లయన్స్ క్లబ్ నేతృత్వంలో నేత్ర దానం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామానికి చెందిన కంఠమనేని ధర్మా రావు గత అనారో గ్యంతో బాధపడ ుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పెనుబల్లి మండలంలోని పలువురు ప్రముఖులు పార్థివ దేహాన్ని దర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియ్యం బంజర్ సభ్యులు మృతుడు ధర్మారావు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఎస్.కె అబ్దుల్ సలాం, లయన్ క్లబ్ అధ్యక్షులు శ్రీధరాల సుబ్బా రావు, రామడుగు రాజా, దూదిపాళ్ళ సురేష్, టెక్నీషియన్ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి







**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**
జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ను తెలంగాణ హై కోర్టు ఖమ్మం జిల్లా జడ్జి శ్రీ సుధ దర్శించుకొని పూజలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఖమ్మం జిల్లా జడ్జి కి ఆలయ మర్యా దలతో స్వాగతం పలికి అలివేలు అమ్మవారి వారి శేష వస్త్రాలను ఆమెకు సమర్పి ంచారు, ఈమె వెంట హై కోర్టు జడ్జిలు భీమపాక నగేష్ ,ఖాజా శరత్,ఖమ్మం ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి రాజగోపాల్, మధిర కోర్టు న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి, తహసిల్దార్ ఉషా శారద తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలించిన డాక్టర్ మట్టా



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**
పెనుబల్లి మండలం కె. దబ్బ్యా చౌడవరంలో ఇటీవల వర్షాల కారణంగా చౌడవరం నుండి ఏరుగట్ల వెళ్లే మెటల్ రోడ్ అస్తవ్యస్తంగా తయారవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ రోడ్ పనులను శనివారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్న విక్రమార్కుడు

## - నేడు బోనకల్ మండలంలో ఉప ముఖ్యమంత్రి 'భట్టి' పర్యటన



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క ఆదివారం పలు గ్రామాల్లో రహదారి పన ులకు శంకుస్థాపన చేయనున్నట్లు టిపిసిసి సభ్యు లు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు లు శనివారం మేజర్ న్యూస్ కు తెలిపారు. మండల పరిధి లోని తూటికుంట్లకు 11:15 గంటలకు చేరుకొని తూటికుంట్ల నుండి గోవిందాపురం ఎల్ వరకు బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయ నున్నారు. అనంతరం కలకోట నుండి నారాయణపురం వరకు, ఆళ్లపా డు నుండి నారాయణపురం వరకు గల బీటీ రోడ్డుకు, చిరునోముల నుండి ఏపీలోని వత్సవాయి మండలం దాబాకుపల్లి వరకు గల బీటీ రోడ్డుకు, బ్రాహ్మణపల్లి నుండి రాపల్లి వరకు గల బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. కలకోట పెద్ద చెరువులో చేప పిల్లలను వదలనున్నట్లు, కల్లు గీత కార్మికులకు కాటమయ్య కిట్స్ పంపిణీ చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# భవిష్యత్తులో దేశంలో గణనీయమైన స్థాయిలో ఉద్యోగాలు సాధించవచ్చు

### -కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి

### -సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్ నెట్ అఫ్ థింగ్స్ పై ట్రైనింగ్ ప్రోగ్రాం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఎలక్ట్రానిక్స్%ు%కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసిఈ) మూడవ సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులకు గత 2 రోజులుగా ఐ ఓ టి (ఇంటర్ నెట్ అఫ్ థింగ్స్) ఈ ఎస్ పి 32 అనేది టీఎస్ ఎం సి లో-పవర్ 40 ఎన్ ఎం టెక్నాలజీతో రూపొందించబడిన ఒకే 2.4 జి హెచ్ జెడ్ వైఫై మరియు బ్లూటూత్ కాంబో చిప్ పై వర్క్ షాప్ శనివారం తో ముగిసింది.ఈ వర్క్ షాప్ వల్ల ఈసిఈ విద్యార్థినీ,విద్యార్థులు సాఫ్ట్ వెర్ ఉద్యోగాలకు మంచి నాలెడ్జి సంపాదించి ప్రభుత్వ మరియు కార్పొరేట్ సంస్థల్లో కొలువులు సాధించవచ్చునని హైదరాబాద్ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్ ఎం.అభినవ్,ఆర్బిట్ లెర్నింగ్ హైదరాబాద్ తెలిపారు . ఆర్బిట్ లెర్నింగ్ ట్రైనర్ ఎం.అభినవ్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు ప్రముఖ ఎం ఎన్ సి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ టెక్నాలజీ ఐ ఓ టి (ఇంటర్ నెట్ అఫ్ థింగ్స్)%ు% ఈ ఎస్ పి32 అనేది టి ఎస్ ఎం సి లో-పవర్ 40ఎన్ ఎమ్ రూపొందించబడిన ఒకే 2.4 జి హెచ్ జెడ్ వైఫై -మరియు-బ్లూటూత్ కాంబో చిప్ కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ దీని ముఖ్య ఉద్దేశ్యం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుత ున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమీప భవిష్యత్తులో దేశంలో గణనీయమైన స్థాయిలో ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు.మూడవ సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్,కమ్యూనికేషన్ స్కిల్స్,టెక్నికల్ ప్రోగ్రామింగ్,ఇంటర్వ్యూ స్కిల్స్ పై ట్రైనింగ్ పొందటం వల్ల ఉపాధి ఇంటర్వ్యూలను ఎదుర్కొనుటకు మెరుగైన ఉపాధి మరియు



ఉద్యోగ అవకాశాలు పొందుటకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ పాముల. శేఖర్ బాబు మాట్లాడుతూ ఇప్పటికే ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు పెంపుదల చేపట్టడం జరిగిందని విద్యార్థులు ఉద్యోగాలు పొందేందుకు కావలసిన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కల్పించేందుకు ఐ ఓ టి (ఇంటర్ నెట్ అఫ్ థింగ్స్)%ు% ఈ ఎస్ పి 32 అనేది టి ఎస్ ఎం సి లో-పవర్ 40ఎన్ ఏం టెక్నాలజీతో రూపొందించబడిన ఒకే 2.4 జి హెచ్ జెడ్ వైఫై -మరియు-బ్లూటూత్ కాంబో చిప్ ప్రత్యేక టెక్నాలజీతో రియల్ టైమ్లో ఈ ఎస్ పి 32 మాడ్యూల్ని ఉపయోగించి ఎలక్ట్రికల్ అనాలిసిస్ చేస్తుందని చెప్పారు ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ &కరసా ్ర ండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి. శేషారత్నకుమారి , ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ పాముల. శేఖర్ బాబు , కళాశాల ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పి.నాగశేఖర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు.....

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -డిప్యూటీ సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### -కలెక్టరేట్ బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలను ఆదివారం ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కు ఆదివారం ఉదయం పలు ప్రారభోత్సవాలకు డిప్యూటీ సీఎం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలలను పరిశీలించారు. బస్ స్టాప్ పరిశీలన అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ కు వచ్చే వారి సౌకర్యార్థం కలక్టరేట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వలన నీడతో పాటు, ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకొని ప్రశాంతంగా ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు.వైరా మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు అనే రైతుతో ఏ పంట సాగు చేస్తున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, మొదలగు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభం చేకూరుతుందని, మొదటి 3 సంవత్సరాలు అంతర్ పంటల వల్ల ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు పరిహారం అందిస్తామని అన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, తమతో పాటు తమ చుట్టూ వున్న ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బీ ఫార్మసీ విద్యార్థి ధీరజ్ తో మాట్లాడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్లేడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సైదమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. డీఎస్సీ పరీక్షలో ఎంపిక కాలేదని తనకు ఏదైనా పాఠశాలలో టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి అందుబాటులో ఉన్న పాఠశాలలో వాలంటీర్ క్రింద ఎంపిక చేస్తామని, రాబోయే రోజులలో ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు సైతం సిద్ధం కావాలని సూచించారు.వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన వృద్ధుడు రాజయ్య ఇంటి కొనుగోలు చేసి డబ్బులు చెల్లించలేదని, బెదిరిస్తున్నారని తెలుపగా, వైరా మండల తహసిల్దార్ తో చరవాణిలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి విలువ ఇవ్వలేని పక్షంలో ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఇప్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆదివారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు పర్యటిస్తారని, కలెక్టరేట్ బస్ స్టాప్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భోజనశాల, ఫీడింగ్ రూమ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో పంటల సాగును లెక్కించేందుకు ఏఈఓ ద్వారా ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వే

### -తమ సమస్యలను అర్థం చేసుకోవాలని ఏఈఓలు వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





ప్రతి పల్లెలో పంటల సాగును ఖచ్చితంగా లెక్కించేందుకు ప్రభు త్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే గత మూడు రోజుల నుంచి మండలంలో పలు గ్రామాల్లో ప్రారంభమైంది. అత్యంత కఠినమైన ఈ సర్వే చేయడం తమ ఒక్కరితో కాదని సహాయకులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవో) లు నెల రోజులుగా సర్వేకు దూరంగా ఉన్నారు.ఇటీవల రైతు భీమా లో మార్గదర్శకాలు పాటించలేదని 165 మంది ఏఈవో లను సస్పెండ్ చేయడం ద్వారా వారిపై మానసికంగా ఒత్తిడి పెంచిన ప్రభుత్వం సర్వే చేసేలా చేసింది.సస్పెన్షన్ పై ఆందోళన చెసిన ఏఈవో లతో చర్చించిన వ్యవసాయ శాఖ డైరెక్టర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విదేశాల నుంచి వచ్చిన తర్వాత ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తామని సర్వే చేపట్టాలని సూచించారు. దీంతో ఏఈఓ లు సర్వేను చేపట్టారు.గత నెల 24 నుంచి చేపట్టాల్సిన సర్వే ఈ నెల నుంచి మొదలైంది.మొబైల్ ఫోన్ లో యాప్ డౌన్ లోడ్ చేసుకుని క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పంటలు నమోదు చేస్తున్నారు.అయితే ఫిల్డ్ లో చాలా రకాల సమస్యలతో ఏఈవో లు చాలా ఇబ్బందులు పడుతున్నార ు.అల ాగే గ్రామాలకు దూరంగా ఉన్న పొలాలకు తోడులేకుండా వెళ్లి సర్వే చేయాలంటే మహిళా ఏఈవో లు జంకుతున్నారు.సాంకేతిక సమస ్యలతో సతమతం అవుతూసర్వేలో ఏఈవో లు తీవ్ర ఇబ్బందులు ఎద ుర్కొంటున్నారు.వాగులు,వంకలు దాటుకుంటూ పంటపొలాల దెగ్గరకు వెళ్ళవలసి వస్తుంది.తీరా వెళ్లిన తర్వాత అక్కడ నెట్వర్క్ సమస్య తలెత్తుతుంది.ఒక సర్వే నెంబర్ దగ్గర వేరే రైతు వివరాలు చూపించడం లాంటిది జరుగుతోంది.పంట వివరాలను నమోదు చేసి ఫోటో తీసిన తర్వాత సబ్మిట్ అవ్వడానికి చాలా సమయం పడుత ుంది.ఇలాంటి సమస్యలు తలెత్తడంతో వెళ్లిన పొలం వద్దకే వెళ్లాల్సి వస్తోంది. పొలాలకు వెళ్లే దారులు సరిగా లేక కిలోమీటర్ల మేర దూరం నడిచి వెళ్ళటం కరెంటు తీగలు,పాములు,ఇలా అనేక రకాల సమస్యలతో ఏఈవో లు బిక్కుబిక్కుమంటూ సర్వే నిర్వహిస్తున్నారు.తమ ఇబ్బంద ులను అర్థం చేసుకొని న్యాయం చేయాలని ఏఈవో లు కోరుతున్నారు.

# ఓటు నమోదును పరిశీలించిన నర్శిరెడ్డి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



గిరిజన సంక్షేమ, కేజిబీవి పాఠశాల ను శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి సందర్శించారు.ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయుల ను కోరారు.అనంతరం సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 6 వరకు ఓటు నమోదుకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.టీ ఎస్ యూటీఎఫ్ సంఘం బలపరిచిన అభ్యర్థిగా 2వ సారి బరిలో వున్నానని మరో సారి చట్టసభనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంలో టీ ఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యర్శి పారుపల్లి.నాగేశ్వరావు,జిల్లా కార్యదర్శి ఎస్కే.రంజాన్,యూటీఎఫ్ మండలద్యక్షులు చిలుకూరి. వీరాస్వామి, మాదల.ప్రసాద్,శ్రీనివాస్,ఫాతిమా,శంకర్, కృష్ణారావు, సునీత ,గోపినాథ్,పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 27 అక్టోబర్ 2024

# సుడా.. పరిధిలోకి మధిర

**- కొత్తగా మధిర మున్సిపాలిటీ తో సహా 20 జీపీలు సుడా లో విలీనం**

**- స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్(సూడా) పేరుతో 2017లో ఏర్పాటు**




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

2017లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ (సుడా) ఏర్పాటు అయ్యాక సుడా పరిధిలోకి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, వైరా మున్సిపాలిటీతో పాటు వీటి చుట్టుపక్కల ఉన్న నాలుగు మండలాల పరిధిలో 44 గ్రామపంచాయతీలను కలిపి 573 చదరపు కి.మీ. విస్తీర్ణంతో ఏర్పాటైంది. సుడా ఏర్పాటు వల్ల పట్టణ,గ్రామపంచాయతీల్లో వెంచర్లు, లే ఔట్ అనుమతులు జారీ చేయడమే కాక ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం జిల్లాలోని మరో రెండు మున్సిపాలిటీలు మధిర సత్తుపల్లి కాక వివిధ మండలాల్లోని జీపీలను సైతం చేరుస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా మధిర మున్సిపాలిటీ తో సహా మండలంలో 20 గ్రామపంచాయతీలు సుడా పరిధిలోకి వచ్చాయి.

**విస్తరణతో మరింత అభివృద్ధి -**'సుడా' విస్తరణ ద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందనే భావనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీలు సుడా పరిధిలోకి రావడంతో భవిష్యత్‌లో రూపురేఖలు మారుతాయని అంచనా వేస్తున్నారు. అంతేకాక గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులకు అథారిటీ నిధులను వినియోగించే వీలు ఏర్పడుతుంది. త్వరలోనే కొత్త పాలకవర్గం.. సుడా ఏర్పాటయ్యాక 2020 జూన్‌లో తొలి పాలకవర్గాన్ని గత ప్రభుత్వం నియమించింది. అయితే 2023 డిసెంబర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అదే నెలలో 10న పాలకవర్గాన్ని రద్దు చేసింది. చైర్మన్‌తో పాటు 14 మంది డైరెక్టర్లను పదవులు కోల్పోయారు. ప్రస్తుతం సుడాను విస్తరించిన నేపథ్యాన త్వరలోనే కొత్త పాలకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

**ప్రస్తుతం 'సుడా'లో విలీనం కానున్న జీపీలు (మధిర మున్సిపాలిటీ కలుపుకుని గ్రామ పంచాయతీలు)**

1.రొంపిమళ్ళా 2.మల్లారం 3.జాలముడి 4.ఎండపల్లి 5.సిరిపురం 6.వంగవీడు 7.కృష్ణాపురం 8.ఆత్కూరు 9.మాటూరు 10.నాగవరప్పాడు 11.సిద్ధినేనిగూడెం 12.నిదానపురం 13.దెందుకూరు 14.నక్కలగరువు 15.రాయపట్నం 16.ఇల్లూరు 17.చిలుకూరు, 18.ఖమ్మంపాడు 19.తొండల గోపారం 20.తెర్లపాడు గ్రామాలు సుడా పరిధిలోకి రానున్నాయి.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని రేగళ్లపాడు లో పొలంలో దుక్కి దున్నతున్న ట్రాక్టర్ డ్రైవర్ ప్రమాదవశాత్తు విద్యు త్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన రేగళ్లపాడు లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం రేగళ్ల పాడు గ్రామానికి చెందిన సోయం ఉదయ్ కిరణ్ (24) శనివారం మధ్యాహ్నం పొలంలో ట్రాక్టర్ తో దుక్కి దున్నితుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగి ఉదయ్ కిరణ్ పై పడింది దీంతో ఉదయ్ కిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలవుదాం : పోలీస్ కమిషనర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతల వుదామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా సీటి ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి 2సెకన్లకు ఎవరికో ఒకరికి రక్తం అవసరం ఉంటుందని, మీ రక్తం ఒకేసారి ఒకరికన్నా ఎక్కువ మందికి సహాయపడుతుందని అన్నారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని గుర్తు చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. అమరవీర జవానులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు.

రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్ల, సామాన్య ప్రజలందరిని అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 100 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ వ్యాస రచన పోటీలు, ఆన్లైన్ ఒపెన్ హౌజ్, ర్యాలీలు, అమరవీరుల కుటుంబాల సభ్యుల సమస్యలు, సందేహాలు తెలుసుకోవడం మొదలగునవి నిర్వహి స్తున్నామన్నారు.

రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, కువ ారస్వామి, ఏసీపీలు రమణమూర్తి, శ్రీనివాస ులు, మల్లయ్య, నర్సయ్య, సిఐలు రమేష్, ఉదయ్ కుమార్, బాలకృష్ణ, మోహన్ బాబు, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్ , సాంబశివరావు, డాక్టర్ జితేంధర్, సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ,ఆటో యునియన్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై దాడి

**-నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టు సంఘ నాయకులు.**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

జర్నలిస్టు లను దుర్భాషలాడిన వేంసూరు తహసిల్దార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని శనివారం తహసిల్దార్ కార్యాల యం ఎదురుగా పలు జర్నలిస్టు సంఘాల నాయకులు ,ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల గ్రీన్ ఫీల్డ్ హైవే పై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ఛానల్ లో పలు రకాల వార్తా కథనాలు వస్తున్నాయి. ఆ కథనాలను పురస్కరించుకొని ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన కొందరు విలేకరులు తహసిల్దార్ ను వేంసూరు పరిధి లో గల గుట్టలు అంతరించిపోతున్నాయనీ మీ ఆఫీస్ నుండి ఎలాంటి అనుమతులు వారికి అందజేశారని ,ఇటీవల వార్తా కథనాల కటింగ్ లను క్లిప్పింగులను చూపి వివరణ కోరగా ఆవేశానికి లోనైనా సదరు వేంసూరు తాసిల్దార్ విలేకరులపై దౌర్జన్యంగా దుర్భాషలాడుతూ చానల్ కు సంబంధించిన మైకులు, అక్రిడేషన్ కార్డులు లాక్కొని అత్యుత్సాహంతో దుర్భాషలాడారని విలేకరులు వాపోయారు. విలేకరులు వేంసూర్ కార్యాలయం ఎదురుగా పలు జర్నలిస్టు సంఘాలతో నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో విలేకరులను అవమానపరిచి దాడికి ప్రయత్నించి అక్రిడేషన్ కార్డులను లాక్కున్న సదరు తాహసిల్దార్ని వెంటనే సస్పెండ్ చేయాలని ఛరవాణీ, మాధ్యమాల ద్వారా కలెక్టర్లకు, ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల వారు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలిచారు.అధికారులకు ప్రజలకు వయా మీడియా గా ఉంటున్న విలేకరులకే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందంటే సాధారణ ప్రజలకు సదరు వ్యక్తి ప్రవర్తన ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని వారు తెలిపారు. ఇతను గతంలో కూడా పలు సీనియర్ జర్నలిస్టులను అవమానపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానిక జర్నలిస్టు లుపేర్కొన్నారు. ఆ తర్వాత ఆర్డీవో జర్నలిస్టు మిత్రులకు మాధ్యమాల ద్వారా త్వరలోనే తహసిల్దార్ పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వగా శాంతించిన విలేకరులు నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేశారు. సదరు తాసిల్దార్ పై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో నిరసన దీక్షలు జిల్లా వ్యాప్తంగా చేస్తామని ఆర్డిఓకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బివి రామారావు, జెమిని సతీష్ , గురవయ్య, ఆర్కే రామకృష్ణ, మీర, అరుణ్,ఐ. శ్రీనివాసరావు,కెంపు రాజు, బేతి ఆనంద్, రామకృష్ణ, గద్దల సుబ్బారావు, రమణ, కిరణ్, నల్లటి రాంబాబు గుంట్రు సూర్య,అశోక్, మోహన్ రావు,రఫీ, రాంబాబు, విష్ణు , చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# 900 లీటర్ల డీజిల్‌ను చోరీ చేసిన దొంగలు

**- సత్తుపల్లిలో రెచ్చిపోతున్న దొంగలు.**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

సత్తుపల్లి ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకులేకుండా హల్చల్ చేస్తున్న దొంగలు . రాత్రి వేళల్లో దొంగలు రెచ్చిపోతున్న వైనం కొన్ని నెలల నుంచి జరుగుతుంది వాహన దారులు సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో రాత్రి వేళలో పార్కింగ్ చేయాలంటే భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. పగలంతా కష్టపడి రాత్రి కొద్దిసేపు రోడ్డు ప్రక్కన లారీలను ఆపి సేదతీరుతూ ఉంటారు. ఇటీవల సత్తుపల్లిలో లారీలలో ఉండే ఈసీఎం బాక్సులను దొంగిలించిన సంఘటనలలు పదుల సంఖ్యలో జరిగాయి.ఒక్కో బాక్స్ విలువ 80 వేల రూపాయలు ఉంటాయి.పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఈ సంఘటన జరగటం గమనార్హం. రాత్రి సుమారు 12 గంటల తర్వాత సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట నిలిచిఉన్న మూడు 16 చక్రాల లారీల లో ఉన్న సుమారు 900 లీటర్ల డీజిల్ ను అపహరించారు. ఇకనైనా పోలీసు వారు రాత్రి ప్రత్యేకమైన గస్తీ టీంలను ఏర్పాటు చేసి ఈ దొంగలను పట్టుకోవాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి:సిఐ కరుణాకర్

## – పేట మెగా పోలీస్ స్టేషన్‌లో రక్తదానం శిబిరం

**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సిఐ కరుణాకర్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఒకరి ప్రాణాలు కాపాడటానికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదాన విషయంలో అపోహల వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని రక్త దానం చేసిన వారి ప్రతీ రక్తపు బొట్టు వెలకట్టలేనిదని అన్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో, తల సేమియా బాధితుల కోసం మీరు చేసిన రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన వారికి సిఐ కరుణాకర్, ఎస్ఐలు జ్యూస్, పండ్లు పంపిణీ చేశారు. కాగా ఈరోజు నిర్వహించిన శిబిరంలో దాదాపు 52 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ యయాతి రాజు,








దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్, స్థానిక వైద్యాధికారి విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వార్షికోత్సవ సంచిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనం నేని



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) –** సూర్య నేటి దినపత్రిక 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంచికను ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్య నేటి దినపత్రిక అధికారులకు ప్రజ ాప్రతినిధులకు, ప్రజలకు వారధి లాగా, రథసారధి లాగా ముందుకు వెళుతున్న శుభ సందర్భంగా సూర్య దినపత్రికకు, పనిచేస్తున్నటువంటి పాత్రికేయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, టీజెఫ్ జిల్లా అధ్యక్షులు కళ్ళోజి శ్రీనివాస్, కార్యదర్శి,సూర్య జిల్లా బ్యూరో మొహమ్మద్ షఫీ,టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, సహాయ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సూర్య పత్రిక కొత్తగూడెం నియోజకవర్గ పాత్రికేయులు, కౌన్సిలర్లు బండి నర్సింహా, విజయ్, సత్యనారాయణ చారి, ధర్మ రాజు నాయకులు యూసుఫ్, మాచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన పది రోజుల కోడింగ్ శిక్షణా తరగతులు







**ఖమ్మం (సూర్య బ్యూరో):** కోడింగ్ పై పట్టు సాధించటం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత పది రోజులుగా కళాశాలలో నిర్వహిస్తున్న కోడింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ విద్యార్థులు వారి సబ్జెక్టుల పై అవగాహనతో పాటు కోడింగ్ పై కూడా నైపుణ్యతను కలిగిఉండాలని సూచించారు.ఇంజనీరింగ్ విద్యలో కోడింగ్ కీలకమని ప్రతి విద్యార్థి తమ డిపార్ట్మెంట్ తో నిమిత్తం లేకుండా కోడింగ్ పై పట్టు సాధించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. పైథాన్ మరియు జావా వంటి ఆదరణ కలిగిన కోర్సులు నేర్చుకోవడం ద్వారా బహుళజాతి కంపెనీలలో ఎంపిక సులువుతరం అవుతుందని వారు తెలిపారు. గత పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ కంపెనీల ఎంపిక విధానం, పూర్వపు పరీక్ష పత్రాలపై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు.అటానమస్ హోదా దక్కటంతో తమ పై మరింత భాధ్యత పెరిగిందని, విద్యార్థులను అన్ని విధాల తీర్చి దిద్దే సదుద్దేశం తో అకడమిక్ షెడ్యుల్లో నిష్ణాతులైన కార్పోరేట్ అధ్యాపకులచే పది రోజులు కోడింగ్ స్కిల్స్ పై శిక్షణను ఇప్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ఇన్ ఫోసిస్, హెచ్.సి.ఎల్., టి.సి.యస్. మరియు ఇతర సాఫ్ట్వేర్ యమ్.ఎన్.సి. కంపెనీలకు అనుగుణంగా తమ విద్యారు ్ధలను తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. అన ంతరం ట్రైనర్స్ రోహిత్, ఆనంద్ వీరన్ మరియు భరత్ లను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుం డాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. యన్. శ్రీనివాసరావు, డా. కె. అమిత్ బింధాజ్, డా. జె. రవీం ద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ,సిపి







**ఖమ్మం, సూర్య బ్యూరో** శనివారం మధిర లో నూతన కోర్టు భవనాల భూమి పూజ కార్య్ర కమం కోసం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులు పి. శ్రీ సుధ, భీమ పాక నగేష్, కాజా శరత్ లను మధిరలో ఖమ్మం కలెక్టర్ ముజి మ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను విడు దల చేసిన శాసనసభ్యులు పాయం వెంక టేశ్వర్లు. అనంతరం సూర్య మణుగూరు ఆర్సి ఇంచార్జ్ శాల్వాతో సన్మానించి బొక్క అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పట్ల వార్తలు రాస్తూ అనేక కథనాలతో ముందుకు వెళుతున్న సూర్య పాత్రికేయ మిత్రులందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండుగ

## – పెనుబల్లిలో కోలాహలంగా గ్యార్మీ ఉత్సవాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండుగ. ముస్లిం గురువులను గౌరవించే పండుగ గ్యార్మి పండుగ. ముస్లిం పండుగలలో ఒకటైన పండుగ పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి గ్రామంలో ముస్లిం యువకుల ఆధ్వర్యంలో గార్మి వేడుకలను బిసి కాలనీలోని దర్గా నుండి ప్రారంభించారు. దర్గా వద్ద షరీఫ్ జెండాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెనుబల్లి, వియ్యం బంజర గ్రామాల్లో ప్రధాన వీధుల్లో గ్యార్మీ షరీఫ్ జండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కోలాహలంగా గ్యార్మీ పండుగ ఉత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బీసీ కాలనీలోని షాది ఖానా వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి ముస్లిం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.